మంగళవారం
28 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:102
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal


# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## పట్టాలు తప్పిన ముంబయి షోలాపూర్ వందే భారత్ రైలు





# బెంగాల్‌లో నవోదయం

**- ఎన్నికల్లో గెలిచేది బీజేపీనే - అధికార తృణమూల్ అస్తమయం- ఎన్నికల ప్రచారం పూర్తయింది**


**బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా.. - చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**

కోల్‌కతా, : 'ఎన్నికల్లో బీజేపీ గెలుపుతో బెంగా ల్‌కు నవోదయం వస్తుంది. అధికార తృణమూల్ అస్తమయం అవుతుం ది. ఎన్నికల ప్రచారం పూర్తయింది. బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి మళ్లీ వస్తా..' అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఇదే నా చివరి ప్రచార ర్యాలీ అన్నా రు. మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి కచ్చితంగా వస్తాననే నమ్మకంతో తిరిగి వెళు _న్నానని మోదీ పేర్కొన్నారు. పశ్చిమబె ంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం 5 గంటలకు తెరపడింది. ర్యాలీలు, రోడ్‌షోలతో రాష్ట్ర వ్యాప్తం గా విస్తృత ప్రచారం సాగించిన ప్రధాని మో దీ.. బరాక్ పూర్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో పాల్గొని అనంతరం బహిరంగ సభలో మా ట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని చెప్పారు. బెంగా ల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందనే సంకేతాలు ఇస్తూ, బీజేపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మళ్లీ వస్తానని ప్రధా ని తెలిపారు'ఈ ఎన్నికల కు సంబంధించి ఇదే నా చివరి ప్రచార ర్యాలీ. మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత బీజేపీ ముఖ్య మంత్రి ప్రమాణస్వీకారానికి కచ్చితంగా వస్తాననే నమ్మకంతో తిరిగి వెళు _న్నారు. హెలిపాడ్ నుంచి నేను రెండు కిలోమీటర్లు ప్రయాణం చేసి ఇక్కడకు వచ్చాను. దారికి రెండు వైపులా వేలాది మంది ప్రజలు బారు లు తీరారు. ఇంత పొద్దున్నే జనం పెద్ద సం ఖ్యలో నన్ను ఆశీర్వదించడానికి వస్తారని ఊహించలేదు' అని మోదీ ఆనందం వ్యక్తం చేశారు.అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు గుప్పించారు. టీఎంసీ పాలనలో రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలు తగ్గిపోయాయని, ఫ్యాక్టరీలు మూత పడ్డాయని, పశ్చిమబెంగాల్ భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన రోడ్‌మ్యాప్ టీఎంసీ ప్రభుత్వం వద్ద లేదని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం అవసరం ఇక్కడ ఎంతైనా ఉందని, కేంద్ర–, రాష్ట్రాల సమన్వయంతోనే వేగవంతమైన వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.టీఎంసీ సిండికేట్ వ్యవస్థ భూస్థాపితం కావాలన్నారు, నిర్మాణాత్మక పాలనకు బదులు బెదిరింపులు, మోసపూరిత రాజకీయాలపైనే టీఎంసీ ఆధారపడిందని విమ ర్శించారు. రాష్ట్రంలో మహిళలకు ఏమాత్రం భద్రత లేదని, ప్రజావిశ్వాసాన్ని టీఎంసీ కోల్పోయిందని, అది గుర్తుంచుకుని మ హిళా ఓటర్లు ఓటు వేయాలని కోరారు.లండన్ తరహాలో కోల్‌కతాను అభివృద్ధి చేస్తామని టీఎంసీ గతంలో ఇచ్చిన హామీలను మోదీ ప్రస్తావిస్తూ, గత 15 ఏళ్లుగా కోల్‌కతా తన గుర్తింపును కోల్పోయిందని, అక్రమ చొరబాటుదారులు సిటీలో సెటిల్ అయ్యారని అన్నారు. నగర పూర్వ వైభవాన్ని పరిరక్షించేందుకు కోల్‌కతా వాసులంతా సమష్టిగా కృషి చేయాలని కోరారు. మెరుగైన శాంతి భద్రతల కోసం

వివరాలు2లో..

## బీజేపీలో ఆప్ ఏడుగురు ఎంపీల విలీనం

**రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం**
**113కు చేరిన బీజేపీ బలం..**
**మూడుకు పడిపోయిన ఆప్ బలం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: బీజేపీలో ఏడుగు రు ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలి పారు. దీం తో రాజ్యసభలో బీజేపీ సంఖ్య 113కు చేరిం ది. ఆప్ సంఖ్య మూడుకు పడిపోయింది. రాఘవ్‌చడ్డా, హార్భజన్ సింగ్, స్వాతి మాలీవాల్ సహా ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు ఇటీవల ఒకేసారి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. వారంతా ప్రస్తుతం బీజేపీలో విలీనమయ్యారు.ఈ విలీనం తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ.. సదరు ఏడుగురు ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చారు. తాజాగా దానిని ఆయన ఆమెదించారు. రాజ్యసభ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ ఏడుగురు ఆప్ ఎంపీలు ఇప్పుడు బీజేపీ స భ్యుల

వివరాలు2లో..


## పాక్ సరైన మధ్యవర్తి కాదు

**అమెరికా పట్ల పాక్‌ది పక్షపాత ధోరణి**
**ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు ఇబ్రహీం రెజాయి**



టెహ్రాన్, ఏప్రిల్ 27: అమెరికా––ఇరాన్ దేశాల మధ్య పాక్ సరైన మధ్యవర్తి కాదని, పాకిస్థాన్ ఎల్లప్పుడూ అమెరికా ప్రయోజనాలే కోరుటుందని, మా వైపు ఒక్కసారి కూ డా మాట్లా డలేదని ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు ఇబ్రహీం రెజాయి ఆరోపిం చారు. అటు పాకిస్థాన్‌ను పూర్తిగా నమ్మలే మని ఇటీవల అమెరికా నాయ కులు, మాజీ ఆర్మీ అధికారులు వ్యాఖ్యా నించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు కూడా ఇదే తరహా

వివరాలు2లో..




# గ్లోబల్ వర్సిటీగా ఏయు

**శక్తివంతమైన ఆర్థిక నగరం విశాఖ-ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్**
**సందడిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు**

విశాఖ : విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ జాతీయ స్థాయిలోనే కాకుండా ప్రపంచ విద్యా పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని భారత ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో సోమవారం ఎయు శతాబ్ది ముగింపు వేడుకలు సంద డిగా సాగాయి. సభా వేదికపై ఉపరాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, భారతీయ క్రికెట్ దిగ్గజం సచిన్ టెం డూల్కర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, ఎంపి శ్రీభరత్, ఎయు వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆశీనులయ్యారు. ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే వరకూ ఓపిగ్గా ఉండాలన్నారు. సచిన్ టెండూల్కర్ వందో సెంచరీ కోసం పడ్డ శ్రమను గుర్తుచేసుకోవాలని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మేధస్సు, నైతిక విలువలు భారత విద్యా వ్యవస్థకే వన్నె తెచ్చాయని, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి.రామన్ వంటి

వివరాలు2లో..




## భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై ఇరాన్ దాడి



2 లో

## బంగ్లాదేశ్‌కు భారత హైకమిషనర్‌గా మాజీ కేంద్రమంత్రి దినేశ్ త్రివేది



2 లో

# పెట్రోల్, డీజిల్‌కు రేషన్

**ఏ బంకు వద్ద చూసినా బారులు తీరిన జనం**
**అధికారుల ప్రకటనలకు భిన్నంగా పరిస్థితి**
**పోలీసు బందోబస్తుతో అమ్మకాలు**

: పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులను అదేశించినప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఏ పెట్రోల్ బంక్ వద్ద చూసినా జనాలు బారులు తీరి ఉన్నారు. తమ వంతు వచ్చే వరకూ క్యూలైన్‌లో ఉంటూ అవస్త పడుతున్నారు. రద్దీ ఎక్కువ కావడం తో కొన్ని పెట్రోల్ బంకుల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. మరికొన్ని బంకుల వద్ద రేషన్ ప్రకారం ద్విచక్ర వాహనాలకు రెండు, కార్లకు పది లీటర్ల

వివరాలు2లో..



# నేడే గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన




విశాఖ : విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా నెలకొల్పనున్న గూగుల్ ఎఐ డేటా సెంటర్‌కు మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపిలు హాజరుకానున్నారు. గూగుల్ తరఫున ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచారు సహా పలువురు ప్రతినిధులు హాజరుకానున్నట్టు సమాచారంగూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లు (రూ. 1.35 లక్షల కోట్లు) పెట్టుబడితో ఒక గిగావాట్ సామర్థ్యంతో కూడిన ఎఐ డేటా సెంటర్‌ను ఇక్కడ నిర్మిస్తోంది. అందుకుగానూ ఉమ్మడి విశాఖ జిల్లాలో 610 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. 2028 జులై నాటికి పూర్తిచేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో ఆనందపురం మండలం తర్లువాడలో సుమారు 300 ఎకరాలను కేటాయించారు. విశాఖపట్నం తీర ప్రాంతం కావడంతో అంతర్జాతీయ సముద్ర గర్భ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఎంతో అనుకూలమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టులో అదాని కనెక్స్, ఎయిర్ టెల్

వివరాలు2లో..



# పర్యావరణహిత విద్యుత్‌పై దృష్టి

**యూనిట్ కొనుగోలు ధర రూ.4.60కు తగ్గించేలా ప్రణాళికలు**
**ఇంధన రంగ పరిశోధనకు ప్రత్యేక యూనివర్సిటీ : సిఎం చంద్రబాబు**

అమరావతి : కాలుష్యం తగ్గేలా, పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఇంధనశాఖ అధికారుల ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఇంధనశాఖపై సోమవా రం సమీక్ష నిర్వహించారు. పంప్డ్ స్టోరేజ్ విధానంలో విద్యుత్ ఉత్పత్తిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని, 2028–29 నాటికి సగానికి పైగా విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక విద్యుత్ ద్వారా వచ్చేలా చూడాలని

వివరాలు2లో..

## న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు



2 లో

### పట్టాలు తప్పిన ముంబయి

## -షోలాపూర్ వందే భారత్ రైలు

పుణె: ముంబయి– షోలాపూర్ వందే భారత్ రైలు పట్టాలు తప్పింది. సోమవారం సాయంత్రం పుణె రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న క్రమంలో ఓ కోచ్ పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. రాత్రి 7.30గంటల సమయంలో ఈ రైలు (22225) ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ (సీఎస్ఎంటీ) నుంచి షోలాపూర్ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. "వందే భారత్ రైలులోని బోగీ వీల్స్‌లో ఒకటి డైమండ్ క్రాసింగ్ వద్ద పట్టాలు తప్పింది. ఈ క్రాసింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన మారుస్తున్నారు. ఈ ఘటనలో ప్రయాణికులు సురక్షితం" అని తెలిపారు. పట్టాలు తప్పిన బోగీలోని ప్రయాణికులు తమ సామగ్రితో పుణె రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.

## భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై ఇరాన్ దాడి

: ఒమన్ తీర సమీపంలో భారతీయ సిబ్బందితో వెళ్తున్న నౌకపై ఇరాన్ కోస్ట్‌గార్డ్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ విషయాన్ని కేంద్ర ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. టోగో దేశ జెండాతో వెళ్తున్న ఎంటీ సిరాన్ అనే చమురు నౌకపై శనివారం ఈ దాడి జరిగినట్లు తెలిపింది. ఇతర నౌకలతో పాటు ఎంటీ సిరాన్ కలిసి ప్రయాణిస్తుండగా ఇరాన్ తీర రక్షకదళం దానిని అడ్డగించి, హెచ్చరికగా పలు రౌండ్ల కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అక్కడి పరిస్థితులను పర్యవేక్షించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ( భారత రాయబార కార్యాలయాలు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. నౌకలోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత లేదు

### బంగ్లాదేశ్‌కు భారత హైకమిషనర్‌గా

## మాజీ కేంద్రమంత్రి దినేశ్ త్రివేది

: భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి దినేశ్ త్రివేది బంగ్లాదేశ్‌కు భారత తదుపరి హైకమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. త్వరలోనే ఆయన ఈ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపింది. యూరోపియన్ యూనియన్‌కు భారత రాయబారిగా బ్రస్సెల్స్‌కు వెళ్లనున్న ప్రణయ్ వర్మ స్థానంలో త్రివేది నియమితులయ్యారు. ఇటీవల బంగ్లాదేశ్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్న తరుణంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. త్రివేది 1980–1990 వరకు కాంగ్రెస్‌లో పని చేశారు. ఆ తర్వాత 1990లో జనతా దళ్‌లో చేరి 1998 వరకు ఆ పార్టీలో ఉన్నారు. 1998–2021 వరకు ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్నారు. అనంతరం మార్చి 2021లో భాజపాలో చేరారు. 2009– 2011 వరకు యూపీఏ ప్రభుత్వంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. 2009–2019 వరకు లోక్‌సభ సభ్యుడిగా.. పలుమార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2011–2012 మధ్య కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్నారు.

## బెంగాల్‌లో నవోదయం

మొదటి పేజి తరువాయి

ఓటర్లు 'కమలం' గుర్తును ఎంచుకోవాలని కోరారుసకాలంలో ప్రభుత్వ నియామకాలు జరుపుతా మని, ఖాళీ ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని, ఉద్యోగులకు 7వ వేతన కమిషన్ ప్రయోజనాలు కల్పిస్తామని, జీరామ్జీ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేస్తామని చెప్పారు. 'పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఈ ఎన్ని కలు బెంగాల్‌తో పాటు తూర్పు భారతదేశం భవిష్యత్‌ను మార్చివేస్తాయి. గతంలో భారతదేశం సుసంపన్నంగా వెలుగొందినప్పుడు.. దానికి మూడు బలమైన మూలస్తంభాలు ఉండేవి. అంగ, వంగ, కళింగ. అంటే బీహార్, బెంగాల్, ఒడిశా. నేడు భారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశంగా అవతరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో ఆ లక్ష్య సాధన కోసం అంగ, వంగ, కళింగ ప్రాంతాలు బలంగా ఉండటం అత్యవసరం.. అని అన్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగగా, 29న తుది విడత పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

### బీజేపీలో ఆప్

## ఏడుగురు ఎంపీల విలీనం

మొదటి పేజి తరువాయి

జాబితాలో ఉన్నారు. కాగా పార్టీ మా రిన ఈ ఏడుగురు ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతి పత్రం ఇవ్వడం గమనార్హం.

## పాక్ సరైన మధ్యవర్తి కాదు

మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు చేశారు. పాక్ సరైన మధ్యవర్తి కాదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిషన్‌కు అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న ఇబ్రహీం రెజాయీ.. మధ్యవర్తిగా పాక్ పాత్రపై అనుమానం వ్యక్తం చేశారు. తమకు పాక్ మిత్ర దేశమని, అయితే ప్రస్తుతం ఆ దేశ నేతలు అమెరికా పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అభిప్రాయ పడ్డారు. 'పాకిస్థాన్ మనకు మంచి మిత్రదేశం. పొరుగు దేశం కూడా. కానీ అది చర్చలకు సరైన మధ్యవర్తి కాదు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత దానికి లేదు. వారు ఎల్లప్పుడూ ట్రంప్ ప్రయోజనాలనే పరిగణనలోకి తీసుకుంటారు. అమెరి కన్న కోరికలకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడరు' అని విమర్శించారు. ఇరు దేశాలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఇరాన్ వైపు పాక్ ఒక్కసారి కూడా మాట్లాడలేదని రెజాయి గుర్తు చేశారు. లెబనాన్‌పై దాడులు, ఇరాన్ ఆస్తులను ఫ్రీజ్ చేయడం సహా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న పనుల గురించి పాక్ ఇప్ప టివరకు ప్రశ్నించలేదన్నారు. మధ్యవర్తి నిష్పక్షపాతంగా ఉండాలని, ఎల్లప్పుడూ ఒక పక్షం వైపు మొగ్గు చూపకూడదని ఆయన పేర్కొన్నారు.

# గ్లోబల్ వర్సిటీగా ఏయు

మొదటి పేజి తరువాయి

దిగ్గజాలు ఏయులో చదువుకోవడం గర్వకారణమని అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత దక్కడం భవిష్యత్తుకు స్థిరత్వాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. గతేడాది జరిగిన పెట్టుబడుల సదస్సుకు తాను విశాఖ వచ్చానని ఉప రాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు. ఈ నెల 28న గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపనతో దేశంలోనే విశాఖ శక్తివంతమైన ఆర్థిక నగరంగా రూపుదిద్దుకుంటుందన్నారుక్రమశిక్షణ, ఏకాగ్రతే విజయానికి మార్గం : సచిన్ టెండూల్కర్ప్రధాన అతిథుల్లో ఒకరైన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ శతాబ్ది కాలంలో దేశానికి ఎందరో మహానుభావులను ఏయు అందించింద న్నారు. తన జీవితంలో అనుభవాలను ఆయన పంచుకుంటూ... ఒత్తిడిని ఎలా అధిగమించాలో, అందుకు ఏ లక్షణాలు అవసరమో విద్యార్థులకు వివరించారు. తన తండ్రి తనను బలవంతంగా క్రమశిక్షణలో పెట్టలేదని, ఆయన ప్రవర్తన ద్వారా తాను ఎన్నో విషయాలు నేర్చుకుని ఎదిగానని తన చిన్ననాటి జ్ఞాపకాలను వేదికపై విద్యార్థులతో సచిన్ పంచుకున్నారుఏయు తెలుగు జాతి వారసత్వ సంపద : గవర్నర్ అబ్దుల్ నజీంఆంధ్రా విశ్వ కళాపరిషత్‌ను విద్యా సంస్థ అనేకంటే తెలుగు జాతి గర్వించే సాంస్కృతిక, వారసత్వ సంపద అనడం ఉత్తమమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. సిఆర్.రెడ్డి, సివి.రామన్, రవీంద్రనాథ్ టాగూర్ వంటి మహనీయుల అడుగుజాడలు ఈ సంస్థ కీర్తిని విశ్వవ్యాప్తం చేశాయన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఏయు వందేళ్ల పండగ ఒక చరిత్ర : సిఎం చంద్రబాబఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల పండగ ఒక చరిత్ర అని, స్వాతంత్ర్యానికి ముందే ఈ యూనివర్సిటీ ఏర్పాటు కావడం గర్వకారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు అన్నారు.

ఏయు అభివృద్ధికి రూ.500 కోట్లను పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, యూనివర్సిటీలో చదువుకుని పెద్దోళ్లయిన వ్యాపారులు 'కార్పస్' ఫండ్‌గా సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని ప్రభావితం చేసే నూతన ఆవిష్కరణలకు ఏయు వేదిక కావాలని ఆకాక్షించారుఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయ చరిత్ర, చారిత్రక సంఘటనలను తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ఏయు హెరిటేజ్ -- లెగసీ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులతో కలిసి తిలకించారు. ఏయు శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడు అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. బోధన, పరిశోధనలలో పరస్పర సహకారం దిశగా ఇవి రూపొందాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# పెట్రోల్, డీజిల్‌కు రేషన్

మొదటి పేజి తరువాయి

పెట్రోల్, డీజిల్ కొడుతున్నారు. వ్యవసాయ పనుల నేపథ్యంలో డీజిల్ కోసం రైతులు టిన్నులతో బంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇదివరకు ముందస్తు చెల్లింపులు లేకుండా డీజిల్, పెట్రోల్ సరఫరా జరిగేదని, ఇప్పుడు ముందుగా డబ్బు చెల్లి స్తేనే సరఫరా చేయడం కొంత ఇబ్బందిగా మారిం దని, ఆదివారం సెలవు దినం కావడంతో బంకులకు ట్యాంకర్లు రాలేదని, ఆ ప్రభావం సోమవారం కనిపిం చిందని ఓ పెట్రోల్ బంక్ నిర్వాహకుడు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు రోజుకు మూడు లక్షల లీటర్ల డీజిల్ అవసరం కాగా, 4.50 లక్షల లీటర్లు సరఫరా అవుతోందని అధికారులు చెప్తున్నా, క్షేత స్థాయి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. జిల్లాలో 160 బంకులు ఉండగా వీటిలో మూడో వంతు పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు పెట్టారు. ఏలూరు జిల్లాకు 3.65 లక్షల లీటర్ల డీజిల్ అవసరం కాగా, అదనంగా పది శాతం సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. జిల్లాలోని 152 పెట్రోల్ బంకుల్లో మూడో వంతు బంకులు మూతపడ్డాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 447 (పిఎస్‌యు) పెట్రోల్ బంకులు, మరో 53 ప్రయివేటు బంకులు ఉన్నాయి. వీటిలో ఎక్కువ శాతం మూత పడ్డాయి. ప్రస్తుతం 1,397 కిలోలీటర్ల పెట్రోల్, 1,052 కిలోలీటర్ల డీజిల్ అందుబాటులో ఉందని అధికారులు చెప్తున్నా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 140 వరకూ పిఎస్‌యు బంకులు మూతబడ్డాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కోసం గంటల కొద్దీ వేచి ఉండాల్సి వచ్చింది. అల్లూరి సీతారామ రాజు, పోలవరం జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉంది. ఒంగోలు నగరం, మార్కాపురం, కందుకూరు, కనిగిరి, అద్దంకి రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో ప్రముఖ పట్టణాలు, ఇతర కేంద్రాల్లో సగానికి పైగా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు పెట్టగా, తెరిచి ఉన్న కొద్దిపాటి బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు క్యూలో కనిపిస్తున్నాయి. పోలీసులు పహారా కాస్తూ ఇంధనం నింపించాల్సిన పరిస్థితి నెలకొనడం సంక్షోభ తీవ్రతను తెలియజేస్తోంది. కడప, అన్నమయ్య జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కోసం బంకుల రద్దీ కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలో మొత్తం 166 ఫిల్లింగు స్టేషన్లు ఉండగా వాటిలో దాదాపు వంద బంకులు మూతబడినట్లు సమా చారం. గుంటూరు జిల్లాలో 195 బంకులు ఉండగా 49 బంకులు కొరత కారణంగా మూతపడ్డాయి. పల్నాడు జిల్లాలో 201 బంకులు ఉండగా 60 బంకులు మూతపడ్డాయి. తిరుపతి కృష్ణానగర్‌లో రాత్రిపూట వాహనాల నుంచి పెట్రోల్ దొంగిలిస్తు న్నారు. గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి కంకర, గ్రావెల్స్ తీసుకెళ్లే టిప్పర్లకు డీజిల్ కొరత ఏర్పడింది. నిరసనలువిజయవాడ కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆటో, గూడ్స్ వాహనాలకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు. డీజిల్, పెట్రోల్ కొరత నివారించాలని నేతలు డిమాండ్ చేశారు. నెల్లూరులో మినీ బైపాస్ విజరు మహల్ గేట్ సెంటర్ పెట్రోల్ బంక్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తిరుపతిలో వైఎస్ఆర్ విగ్రహం నుంచి తిలక్ రోడ్డులోని పెట్రోల్ బంక్ వరకూ ఆటో లాగుతూ నిరసన తెలిపారు. లీలామహల్ సర్కిల్‌లోని పెట్రోల్ బంక్ వద్ద ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## నేడే గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

నెక్స్ ట్రా సంస్థలు గూగుల్‌తో భాగస్వామ్యం అవుతున్నాయి. ఇది కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టుగానే కాకుండా భారీ ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని సిఎం చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పదేపదే చెబుతున్న సంగతి తెలిసిందే. బాధితులకు పరిహారం చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యగూగుల్ డేటా సెంటర్ పేరుతో అదాని ఇన్‌ఫ్రా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తర్లువాడ, అడవివరం, రాంబిల్లి ప్రాంతాల్లో మొత్తంగా 610 ఎకరాలను కేటాయించింది. తర్లువాడలో సుమారు 300 ఎకరాలు సేకరిస్తున్నారు. దీంట్లో 80 శాతం భూమిని బలవంతంగానే ప్రభుత్వం లాక్కొనేందుకు యత్నిస్తోంది. తర్లువాడలో 12 ఎకరాల జిరాయితీ భూమిగల ఆరు కుటుంబాలకు ఇంతవరకూ ప్యాకేజీ చెల్లించలేదు. సాగుదార్లయిన 520 మందికి ప్రతి కుటుంబానికీ 5 సెంట్ల భూమి, రూ.5 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, మాట తప్పడంతో రైతులంతా తీవ్రస్థాయిలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములిచ్చి తాము ఉపాధి కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భూమి పూజకు సిద్ధమైపోయిందని వాపోతున్నారు. బాధిత రైతులంతా ఆందోళనకు దిగే అవకాశముండటంతో తర్లువాడలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారుకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు పబ్లిక్ హియరింగ్ అవసరం లేదు : ముకుందరావు, కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ మేనేజర్‌బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుగా గూగుల్‌కు అనుమతులు లభించాయి. డేటా సెంటర్లకు పబ్లిక్ హియరింగ్ అవసరం లేదు. 1 లేదా 2 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఇప్పుడున్న వాటికంటే పెరిగే అవకాశాలున్నాయి. డేటా స్టోర్ ప్రాజెక్టు కాబట్టి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. మైనింగ్, ఫైరింగ్, కాలుష్య పరిశ్రమలకైతే పబ్లిక్ హియరింగ్ ఉంటుంది.

## పర్యావరణహిత విద్యుత్‌పై దృష్టి

మొదటి పేజి తరువాయి

సిఎం చెప్పారు. విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గాలని, ఆ దిశగా చర్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యుత్ రంగంలో ఏయే దేశాల్లో ఎలాంటి కొత్త ఆవిష్కరణలు అమలవుతున్నాయో అధ్యయనం చేయాలన్నారు. ఈ ఏడాది చివరినాటికి యూనిట్ కొనుగోలు ధర రూ.4.60కు తగ్గించాలని, ఆ దిశగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్‌లో రీసెర్చ్ అండ్ అనాలసిస్‌కు పెద్దపీట వేయాలని చెప్పారు. దీనికోసం ట్రాన్స్‌కో, జెన్‌కో వంటి సంస్థలు తమకున్న సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని, అవసరమైతే రాష్ట్రప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుందని అన్నారు. ఎనర్జీ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 52,396 సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు ఇచ్చామని, దీనిని మరింత వేగవంతం చేయాలన్నారు. ఇకపై ప్రతినెలా రెండు లక్షల పిఎం సూర్యఘర్ కనెక్షన్లు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. పిఎం కుసుమ్ పథకంలో ఇప్పటివరకు 2.94లక్షల కనెక్షన్లు ఇచ్చామని, మొదటి విడత పథకాన్ని డిసెంబర్ ఆఖరు నాటికి పూర్తిచేయాలని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కొనుగోళ్లపై పెద్దయెత్తున ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ వినియోగం 14 శాతం పెరిగిందని ముఖ్యమంత్రికి అధికారులు వివరిం చారు. ప్రస్తుత వేసవిలో ప్రతిరోజూ 275 నుంచి 285 మిలియన్ యూనిట్ల (ఎంయు) డిమాండ్ ఉంటుందని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ నెలలో ఇప్పటి వరకు 6,397 ఎంయుల విద్యుత్‌ను విని యోగించుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్‌కో జెఎమ్ డి సూర్యసాయి ప్రవీణ్‌చంద్, మూడు డిస్కంల సిఎమ్‌డిలు ఎల్ శివ శంకర్, ఐ పృథ్వీతేజ్, నెడ్‌కాప్ ఎమ్‌డి కమలాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, అరవింద్ కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ ఎక్సైజ్ విధానంకేసులో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతపై పూర్తి అవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, హైకోర్టు ఎదుట హాజరుకాకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నిర్ణయిం చినట్లు తెలిపారు. న్యాయమూర్తి స్వర్ణకాంత శర్మకు కేజ్రీవాల్ రాసిన లేఖలో, తాను స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరుకాబోనని సత్యాగ్రహాన్ని కొనసాగిస్తానని జస్టిస్ స్వర్ణకాంతశర్మ్తే నమ్మకం లేదన్న కేజ్రీవాల్ వినిపించకూడదని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

### పేరుకే రసాలు.. ఒంట్లోకి రసాయనాలు



పార్వతీపురం : పార్వతీపురం పట్టణం, గుమ్మలక్ష్మీపురం, పాలకొండరసాయనాలతో మాగించిన మామిడి పండుపండ్లలో రారాజుగా పిలిచే మామిడిని చూస్తే నోరూరాల్సిందే. పూర్తిగా సీజన్ ప్రారంభం కాకుండానే మార్కెట్లో ప్రస్తుతం రకాన్ని బట్టి కిలో రూ.100 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న పండ్లు రసాయనాలతో మాగపెట్టినవే ఎక్కువ. జిల్లాలో 1600 హెక్టార్లలో మామిడి తోటలున్నాయి. హెక్టారుకు 7 నుంచి 8 టన్నుల దిగుబడి రావాలి. పూత, పిందె సమయంలో కురిసిన వర్షాలకు దిగుబడి పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లోకి పనుకులు మాత్రమే వచ్చే పరిస్థితి. మిగతా రకాలు మరికొన్ని రోజుల వరకు పండు దశకు చేరుకోవు. దీంతో గాలికి రాలిన, పూర్తిగా పక్వానికి రాని కాయలను రసాయనాల్లో ముంచి కొందరు మార్కెట్‌కు తరలిస్తున్నారు. అసలేం జరుగుతోందంటే....మామిడి కాయలను ఇథిలిన్ ద్రావణంలో అయిదు నిమిషాలపాటు ముంచి మూడు, నాలుగు రోజులు నిల్వ చేస్తే సహజత్వానికి దగ్గరగా మాగతాయి. ద్రావణంలో ముంచడం కుదరని పక్షంలో దీన్ని పిచికారీ చేస్తున్నారు. తాజాగా కనిపించేందుకు కార్బైడ్ జల్లుతున్నారుఇలాచేస్తే ఎంతో ప్రయోజనంసాంప్రదాయ పద్ధతిలో కాయలను మగబెట్టడమే ఎంతో మంచిది. ఒక గదిలో మూడు వందల కాయలు పెట్టి మిగిలిన ప్రాంతంలో గాలి వెళ్లేందుకు అవకాశం కల్పిస్తే ఎంతో ఉపయోగకరం. దీంతోపాటు ఇథిలిన్ శాస్త్రీయ పద్ధతిలో వినియోగించే అనుమతులున్నాయి. దీని కోసం 400 మైక్రాన్ల మందం కలిగిన ప్లాస్టిక్ కవర్, పైపులను ఉపయోగించి క్యూబ్‌ను తయారు నాడీవ్యవస్థ, ఇతర అవయవాలపై ప్రభావం చూపించి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, జ్ఞాపకశక్తి కోల్పోవడం తదితర సమస్యలకు గురికావాల్సి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారుఅవగాహన కల్పిస్తున్నాం..: వ్యాపారులు త్వరగా మగ్గేలా చేసేందుకు రసాయనాలతో ఉన్న పండ్లను విక్రయించకూడదు. తనిఖీలు చేపడతాం. అవగాహన కార్యక్రమాలు చేపడతాం. వినోద్, జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారిఆరోగ్యానికి మంచిది కాదు..: రసాయనాల ద్వారా పండించిన మామిడి పండ్లు ఆరోగ్యానికి మంచిదికాదు. వీటిని అధికంగా తినడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలు వస్తాయి. మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను శుభ్రంగా కడగాలి. 20 నుంచి 30 నిమిషాలు ఉప్పు నీటిలో నానబెడితే రసాయన ప్రభావం కొంతమేర తగ్గుతుంది.

### దివిస్ సహకారంతో నూతన

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి మండలం, చిప్పాడ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం వారు సుమారు రూ.47.22 లక్షల విలువైన బీటీ రోడ్డు మరియు వీధి దీపాల పనులు ప్రారంభించారు. చిప్పాడ పంచాయతీ లో జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి దివిస్ వారు నూతనంగా అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్ వరకు బీటీ రోడ్డు మరియు విద్యుత్ దీపాల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రోడ్డు వలన చిప్పాడ, ఎన్టీఆర్ కాలనీ, జగనన్న కాలనీ, ఆశిపాలెం, తదితర గ్రామాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని సి ఎస్ ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి సురక్షిత రవాణా కొరకు సంస్థ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈరోడ్డు నిర్మించడం వల్ల గ్రామస్తులకు అన్ని కాలాలలో రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవచ్చునారు. ఈ కార్యక్రమంని మాజీ జడ్పిటిసి సభ్యులు సరగడ అప్పారావు, ఎంపీటీసీ సభ్యురాలు చుక్క ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ వేంపాడ రమావతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రతినిధి కే. నరసింహ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించాలని ఆర్ ఎస్ ఎన్ మూర్తి పిలుపు



తగరపువలస ప్రజాస్వామ్యం భీమిలి సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చిట్టివలస సిఐటియు ఆఫీసు వద్ద వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల సాధించుకున్న హక్కులు చట్టాల్ని నిర్వీర్యం చేసే విధంగా కుట్ర చేస్తున్నాయన కార్మికులు పోరాటం చేసే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు సంఘం పెట్టుకునే హక్కు ఇంకా అనేక హక్కులని నీరు కార్చే విధంగా ఈ లేబర్ కోడ్స్ ద్వారా నష్టం చేస్తున్నాయని మరొక పక్కా పనిగంటలు పని భారం పెంచే ప్రయత్నం జరుగుతుందని ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయకపోగా తొలగించే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని కార్మికులకు నష్టం చేసే ఈ ప్రయత్నాలన్నీ మేడే సందర్భంగా కార్మిక వర్గం తిప్పుకొట్టాలని మూర్తి పిలుపునిచ్చారు!! సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్ వివో ఏ లాంటి స్కీం వర్కర్లని పర్మినెంట్ చేయాలని! నిత్యవసర ధరలు విద్యా వైద్యం కార్మికులకి అందనంత దూరంలో ఉన్నాయని ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసనలు తెలియజేయాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నేలతి రాము కార్యదర్శి శ్రీను పంపాను సూర్యనారాయణ దామోదరం బాబాజీ గుజ్జు నరసింహారావు రమణ అప్పల రెడ్డి ఈశ్వరరావు నమ్మి నాయుడు గురప్ప రీస్ నర్సింగ్ ఎం సన్యాసి తదితరులు పాల్గొన్నారు

## డబుల్ ఇంజన్ కాదు... డబుల్ ఫెయిల్యూర్..



**బింగి హరికిరణ్ రెడ్డి ఫైర్**

తగరపువలస, ప్రజాస్వామ్యం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని చెప్పుకుంటూ డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకున్న ఈ ప్రభుత్వం వాస్తవానికి డబుల్ ఫెయిల్యూర్‌గా మారిందన్నారు. ప్రజలకు ఊహించిన అభివృద్ధి కాకుండా కష్టాలే మిగిలాయని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అంబులెన్స్‌లకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. "ప్రజా రోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అత్యవసర సేవలే నిలిచి పోయే పరిస్థితి రావడం దురదృష్టకరం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్ట కుండా పదవుల కోసం పరస్పరం పోటీ పడుతున్నారని ఆరో పించారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సంక్షో భాన్ని పరిష్కరించాలని, అంబులెన్స్‌లు, రైతులకు అవసం´మైన డీజిల్‌ను తక్షణం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

**అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి**

## అనధికారకంగా తరగతులను నిర్వహిస్తే చర్యలు

**ఎం ఇ ఓ శివరాణి**

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జూన్ 11 వరకు అధికారుల నుండి ఆదేశాలు వచ్చేవరకు పాఠశాలలు తెరువ వద్దని, అదేవిధంగా సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలలు ఎటువంటి తరగతులు నిర్వహించవద్దని మండల విద్యాశాఖాధికారిణి 1 ఎం.శివరాణి తెలియజేశారు. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసినట్లయితే చర్యలు తప్పవని తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎండల్లో తిరగవద్దని, కాలువలు, చెరువులు, నదులు వైపు, అపరిచిత ప్రదేశాలకు వెళ్లొద్దని తెలియజేయమని తెలిపారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమాచారం అవసరమైన తాను అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## మరిడమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గా గోలగాని నరేంద్ర కుమార్



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి యాదవుల ఆరాధ్య దైవం మరిడమ్మ తల్లి అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గా యాదవ సంఘం నాయకులు, ఆలయ ధర్మకర్త గొలగాని నరేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం సామాజిక భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు గా దువ్వి రాంబాబు, సెక్రటరీ గా నకెళ్ళ పెద్ద వెంకట రావు, జాయింట్ సెక్రెటరీ లు గా ఆవాల నరసింగరావు, కోరాడ శ్రీనివాసరావు, కోశాధికారులుగా బోర శ్రీనివాసరావు, యలమంచిలి రవి లను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నరేంద్ర మాట్లాడుతూ ప్రతీ 5 ఏళ్లకు ఒకసారి నిర్వహించనున్న ఈ ఉత్సవం వచ్చే ఏడాది నిర్వహించనున్న నేపథ్యంలో ఇప్పటి నుండే కార్యాచరణ రూపొందించి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో ఉత్సవ తేదీలను ప్రకటిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో యాదవ నాయకులు ఆలయ పూజారి దువ్వి పరమేశ్వర రావు, బొట్ట సూరిబాబు, పంచదార్ల సిమ్మద్రి, దువ్వి రామకృష్ణ, బొట్ట అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# మక్కువ మండల కేంద్రంలో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

**ప్రభుత్వ స్థలం 100 అడుగులు స్వాధీనం చేసుకోవాలి,**
**మంత్రి సంధ్యారాణి గారు రోడ్ వెడల్పు పై**
**ఎవరైనా ప్రకటన చేసినా చర్యలు తీసుకోవాలి**
**అధికారులు కు చెప్పడాన్ని ఖండిస్తున్నాం**
**ప్రజా సంఘాల డిమాండ్**



ప్రజాస్వామ్యం/మక్కువ శనివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గారు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల కేంద్రంలో ప్రధాన రహదారి పనులు పరిశీలన చేస్తూ రోడ్డు పనులపై ఎవరైనా ప్రకటన చేసిన, ఏ కార్యక్రమం చేసిన వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడాన్ని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఖండిస్తుందని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి గంగనాయుడు గారు మాట్లాడుతూ మక్కువ ప్రధాన రహదారి వెడల్పు కార్యక్రమాన్ని ప్రజా సంఘాల స్వాగతిస్తున్నట్టు ఎప్పుడో ప్రకటించామని అదే సందర్భంలో ప్రధాన రహదారి కి ఆకొని గత 50, 60 సంవత్సరముల నుండి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపించి జీవనోపాది కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని, అలాగే మండల కేంద్రంలో సుమారు 150 మంది ఆటో వర్కర్లు ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని వీరికి రోడ్డుపై ఆటోలు నిలుపుదల చేస్తే షాపు యజమానులు వేధింపులకు గురి చేస్తున్నారని శనివారం మంత్రి గారికి మెమోరాండం ఇవ్వడానికి వెళితే ధర్నాలు చేస్తున్నది మీరేనా అని మంత్రిగారు ప్రశ్నించడం ఆటో వర్కర్లను భయభ్రాంతులకు గురి చేయడమేనని అన్నారు.మరి అప్పట్లో మంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పత్రికా ప్రకటనలు చేయలేదా, ధర్నాలు చేయలేదా, రాస్తారోకోలు చేయలేదా అప్పుడు ప్రజాస్వామ్యం కావాలి. ఇప్పుడు నియంతృత్వం కావాలా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పై ఎవరైనా ఏదైనా ప్రశ్నించవచ్చని ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ప్రజాప్రతినిధుల పైన, అధికారుల పైన ఉంటుందని వాటికి సమాధానం చెప్పలేక అభివృద్ధి నీ అడ్డుకుంటున్నారని అడ్డగోలు వాదనలు చేస్తున్నారని అన్నారు .అలాగేప్రభుత్వం మక్కువ, చెముడు రోడ్డు సెంటర్ నుండి సువర్ణముఖి నది వరకు సుమారు 100 అడుగుల దాటి స్థలాన్ని కొనుగోలు చేసిందని ఈ స్థలం మొత్తం స్వాధీనం చేసుకొని రోడ్డు వెడల్పు ఇంకా బాగా చేయాలని, బాగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. మంత్రిగారు చెప్పినట్టు కేవలం 70, 80 అడుగులు మాత్రమే రోడ్డు సరిపోద్దని ఎవరు అంగీకరించారని మిగిలిన 20 అడుగులు రోడ్డు స్థలం బడా వ్యాపారస్తులకు ఎందుకు ధారాధత్తం చేస్తున్నారని ప్రశ్నించారు, రాష్ట్ర ప్రభుత్వం అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందని మరి ఆదేశాలును మక్కువ మండల కేంద్రంలో ఎందుకు మంత్రిగారు అమలు చేయడం లేదని అడిగారు. ఈ 20 అడుగుల స్థలం సుమారు 40 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని అధికార పార్టీ నాయకులే 20 అడుగుల స్థలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయొచ్చని మక్కువ ప్రధాన కూడలి వద్ద బోర్డు ఏర్పాటు చేశారని మరి ఆ బోర్డు ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఆ బోర్డు చూసిన తర్వాత మండల ప్రజానీకంలో ఒక ఆలోచన కలిగిందని రోడ్డు వెడల్పు కార్యక్రమం ఇంకా బాగా జరుగుతుందని అలా చేయకుండా ఏ లాలూచీ తో కోట్ల రూపాయలు విలువైన స్థలాన్ని బడా వ్యాపారస్తులకు విడిచిపెడుతున్నారని.. ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వ స్థలం 100 అడుగులు స్వాధీనం చేసుకొని విడిచిపెడుతున్న 20 అడుగుల స్థలంలో జీవనం కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని, ఆటో వర్కర్లు ఆటోలు నిలుపుదల చేసుకోవడానికి స్టాండ్ ఏర్పాటు చేయాలి,ప్రధాన కూడలి వద్ద వద్ద నిత్యం సుమారు 500 మంది జనాభా రద్దీగా ఉంటారని ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వ్యాపారాలు చేస్తుంటారని ఇందులో మహిళలు అధికంగా ఉంటారని వారు కాల కృత్యాలు తీర్చుకోవడానికి ఆ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ఏర్పాట్లు లేవని కాబట్టి ఆ స్థలంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయొచ్చని డిమాండ్ చేశారు. పై సమస్యలు పై ప్రజలు ను కదిలించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పి మల్లేశ్వరరావు డాక్టర్ గారి పైన దాడిని ప్రజాసంఘాలు ఖండిస్తున్నాయని ఈ ప్రజాస్వామ్యంలో అటువంటి ఆటవిక పనులు కు స్థానం లేదని డాక్టర్ గారిపై దాడి చేసిన వారిపై వారి వెనకున్న ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ .వై. నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాసరావు, వృత్తిదారుల సంఘం నాయకులు కోరాడశ్వరరావు పాల్గొన్నారు

## దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారము

**జిల్లా కలెక్టర్ - ఎస్.రామసుందర్ రెడ్డి**
**---- లబ్ధిదారులకు 22ఏ డి నోటిఫికేషన్ ఆర్డర్లు పంపిణి**

ప్రజాస్వామ్యం /విజయనగరం: జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఎస్ . రామసుందర్ రెడ్డి నలుగురు లబ్ధిదారులకు 22ఏ డి-నోటిఫికేషన్ ఆర్డర్లు అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమ స్యలను వేగవంతంగా పరిష్కరించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేయడం ఆనందంగా





ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు 22ఏ డి-నోటిఫికేషన్ ఆర్డర్లు శ్రీ సుంకరి రామకృష్ణ -- కిర్తుభర్తు గ్రామం, గంట్యాడశ్రీమతి సబ్బవరపు రమణమ్మ -- ఉత్తరపల్లి గ్రామం, కొత్తవలసశ్రీమతి కర్రి వెంకట లక్ష్మి -- సుందరయ్యపేట, కొత్తవలసశ్రీమతి తాటిపూడి భారతీ -- సీతాయ్యపేట గ్రామం, బొబ్బిలిశ్రీ బొంతు అప్పలస్వామి -- బొప్పడం గ్రామం, నెల్లిమర్లలబ్ధిదారులకు తమ సమస్యలను పరిష్కరించి ఆర్డర్లు అందజేసినందుకు జిల్లా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు,, నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

**సీ.ఐ - జి.ఏ.వి.రమణ ఎస్.ఐ - యు.మహేష్**

ప్రజాస్వామ్యం / బొండపల్లి.(గజపతినగరం) : నేరాలను ప్రమాదాలను నియంత్రించేందుకు మండలంలోని రోళ్లవాక గ్రామం జంక్షన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ యు.మహేష్ మాట్లాడుతూ గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ ఆధ్వర్యంలో రోళ్లవాక గ్రామం జంక్షన్లో





మూడు(3) హై - రిజల్యూషన్ 8 ఎం.పీ నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాలు చేసి వాహనాలు ఆపకుండా తప్పించుకొని వెళ్లిపోయిన వాళ్లను గుర్తించడానికి( హిట్ అండ్ రన్) సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్. ఐ యు.మహేష్ అన్నారు.ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించడానికి అవకాశం కలుగుతుందని ఎస్. ఐ యు.మహేష్ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి నివాస్ ఆశ్రమంలో సేవా కార్యక్రమం

**జడ్పీటిసి - గార తౌడు- సమాజంలో ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి , సహాయ పడే ధోరణి అలవాటు చేసుకోవాలి.- మండల నాయకులు - మండల సురేష్**



ప్రజాస్వామ్యం/బొండపల్లి, (గజపతినగరం): మండలంలోని ఓంపల్లి గ్రామం సమీపంలో గల శాంతి నివాస్ బ్రైట్ ఫ్యూచర్ అనాథాశ్రమంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. ఈ సందర్భంగా శాంతి నివాసం ఆశ్రమంలో గల పిల్లలకు కర్రీ రామనాయుడు ఆధ్వర్యంలో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి గార తవుడు, మండల నాయకులు మండల సురేష్ మాట్లాడుతూ తమ ప్రియతమ నేత బొత్స అప్పలనరసయ్య పుట్టిన రోజున ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి సహాయపడే ధోరణి అలవాటు చేసుకోవాలని మండల నాయకులు మండల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లి సంజీవరావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వింగ్ రీజినల్ కో - ఆర్డినేటర్ బూడి వెంకట్రావు, మధుపాడ సర్పంచ్ పైడపు నాయుడు, గజపతినగరం ఉపసర్పంచ్ కర్రి రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.




**కళాసాహితి ఆధ్వర్యంలో**

## విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి లో 8, 9, 10 వ తరగతులు చదువుతున్న విద్యార్థుల కోసం కళా సాహితి ఆధ్వర్యంలో నాలుగు రోజులు శిక్షణా తరగతులు సోమవారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ప్రవచన వచస్పతి రామకృష్ణనంద ప్రారంభించారు. విద్యార్థులకు నైతిక ప్రవర్తన అలవార్చుకోవాలని, మంచి పుస్తకాలు చదవాలని కోరారు. కళాశాహితి అధ్యక్షులు పి.రాజేంద్ర ప్రసాద్ వర్మ మాట్లాడుతూ ప్రతి వేసవిలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ నాలుగు రోజులు పాటు 16 మంది మేదావులతో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు ఇచ్చి అల్పాహారం, భోజనాలు పెడుతున్నామని అన్నారు. మెదటి రోజు అమెరికాలో సాఫ్ట్ వేరు ఇంజనీర్ కంటుబుక్త రామానాయుడు, విద్యావేత్త పూసులూరి సూరిబాబు విద్యార్థులకు వివిధ విషయాలు చెప్పారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పొన్నగంటి రమణ, టి.భీమారావు. కే. ఎస్.నాయుడు, గంటా నూకరాజు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, బొట్టా సూరిబాబు, కొండా శంకర్ రావు, డి.సత్యారావ్, జి.పైడి రాజు, కె. ముత్యాల రావు ఈశ్వర్ రావు, రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి ఎల్. ఆదినారాయణ సాధారణ నివేదిక కోశాదికారి వై హరి ఆర్థిక నివేదిక చదివారు. మైలపల్లి లక్ష్మణ్ రావు స్వాగతం పలికి విద్యార్థుల వివరాలు కార్యక్రమం వివరాలు తెలియజేశారు. మొదటి రోజు శిక్షణ లో నై తిక విలువలు గురించి తమ్మిన నర్సింగ రావు, స్పోకెన్ ఇంగ్లేష్ దుక్క అప్పలరాజు, లలిత గీతాలు గురించి బాలి రవి శంకర్ తెలియజేశారు.

## దాతృత్వ సహాయం కోసం వినతి



రేగిడి : మండలం పెద్ద శిర్లాం గ్రామానికి చెందిన తుమ్మా బలరాం తన కుమారుడు చెవుల ఆపరేషన్ కి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం కోసం సోమవారం శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రెండేళ్ల వయసు గల జానకి రామ్ రెండు చెవులు వినికిడి సమస్య వున్నందున వైద్యులు ఆపరేషన్ కి 20లక్షలు అవసరం వుంటుందని చెప్పడంతో తాను ప్రవేటు వుద్యోగం చేస్తున్నందున ఇంతటి మొత్తాన్ని భరించలేనని దాతృత్వం గల మహానుభావులు తన కుమారుడి చికిత్స కోసం తమ వంతు సహాయం అందించ గలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ దూబ ధర్మారావు, టీడీపి నాయకులు రామచంద్ర నాయుడు, జి బాలమురళీ, జి ధనుంజయ తదితరులు ఉన్నారు.

# ఆనందోత్సవాల నడుమ "బొత్స" పుట్టినరోజు వేడుకలు

ప్రజాస్వామ్యం / గజపతినగరం:స్థానిక గజపతినగరం వైకాపా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఆనందోత్సవాల





మధ్య పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. ముందుగా జడ్పిటిసి గార తవుడు కేక్ కట్ చేసి అప్పల నరసయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో గల అన్ని మండలాలలో గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు తమ నాయకుడు బొత్స అప్పలనరసయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ జడ్పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవరావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ కో- ఆర్డినేటర్ బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు , కర్రీ నానాజీ, కె. పైడిపునాయుడు, కర్రి లక్ష్మణ, కనకల సుబ్రహ్మణ్యం, కర్రీ రాముునాయుడు, మంత్రి సూర్యం, బోని సంగమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం జిల్లాలో భారీగా అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 27:పార్వతీపురం మన్యం జిల్లాలోని వివిధ ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు (ూఔఔ) మరియు సహాయకురాళ్ల (ూఔు) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి విడుదల చేశారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల ఎంపిక కమిటీ ద్వారా ఈ నియామకాలు జరగనున్నాయన్నారు?మొత్తం 263 పోస్టుల భర్తీ కోసం ఈ ప్రకటన వెలువడింది. ఇందులో కొత్త ఖాళీలతో పాటు అప్‌గ్రేడ్ చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లోని పోస్టులు కూడా ఉన్నాయి.?అంగన్‌వాడీ కార్యకర్తలు 05 పోస్టులు, ?అంగన్‌వాడీ సహాయకురాళ్లు (ఆయాలు 258 పోస్టులు ?మొత్తం ఖాళీలు: 26జిల్లా కలెక్టర్ పరిధి (పార్వతీపురం డివిజన్): బలిజిపేట, సాలూరు, భామిని, పాలకొండ, కొమరాడ ప్రాజెక్టులలో మొత్తం 31 పోస్టులుప్రాజెక్ట్ ఆఫీసర్, పార్వతీపురం పరిధి: భద్రగిరి, పాచిపెంట, పార్వతీపురం, కురుపాం, కొమరాడ ప్రాజెక్టులలో అత్యధికంగా 175 పోస్టులుప్రాజెక్ట్ ఆఫీసర్, సీతంపేట పరిధి: సీతంపేట, పాలకొండ, భామిని ప్రాజెక్టులలో 57 పోస్టులు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా సంబంధిత గ్రామం/వార్డులో స్థానిక నివాసి అయి ఉండాలి. ?కేవలం వివాహిత మహిళలు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు .?ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విద్యార్హతలు మరియు వయోపరిమితి కలిగి ఉండాలి.ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సంబంధిత ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో సమర్పించాలనలన్నారు. మరింత సమాచారం కోసం ప్రాజెక్ట్ అధికారి ఐ.సి.డి.ఎస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన




తగరపువలస,ప్రజాస్వామ్యం "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని, పేద ప్రజల కంటి వెలుగుల కోసం సామాజిక సేవాకార్యక్రమాలు లో బాగంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కౌన్సిల్ జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ డా.బి.గోపి నాయక్, వర్కింగ్ చైర్మన్ సుబ్బారావు పిలుపు మేరకు.. సోమవారం తగరపువలస విల్సన్ పేటలోని సిమ్మల ప్రసన్న సమలీకృత తో భారీ నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పందిరి విజయ్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. నియో విజన్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో వైద్య బృందం రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటి శుక్లాలు, గ్లాకోమా, విట్రియా రెటినా వంటి వ్యాధులను గుర్తించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి స్వాతి సుధాకర్ మాట్లాడుతూ.. కేవలం మానవ హక్కుల పరిరక్షణకే పరిమితం కాకుండా, సమాజానికి మేలు చేసే ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడతామని తెలిపారు. పేద ప్రజలు ఖరీదైన వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే నియో విజన్ హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గోక జైరామ్, మార్కెటింగ్ మేనేజర్ సాయి కుమార్, ఆప్టోమెట్రిస్ట్ ప్రావీణ్య మరియు ఇతర కౌన్సిల్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రీ-సర్వే పనుల్లో వేగం పెంచాలి

### జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 27: జిల్లాలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతుందని, దీనివల్ల రైతులకు శాశ్వత భూ హక్కులు లభిస్తాయని పేర్కొన్నారు.? తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో సర్వే పనులను పర్యవేక్షించాలని, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. సర్వే సమయంలో భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు మరియు సరిహద్దు వివాదాలను చట్టపరంగా, పారదర్శకంగా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సర్వేలో వాడుతున్న ఆధునిక పరికరాలు మరియు డ్రోన్ల ద్వారా పొందిన డేటాను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, అత్యంత ఖచ్చితత్వంతో సర్వే పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రీ-సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జె.సి హెచ్చరించారు. మండలాల వారీగా సర్వే పురోగతిని సమీక్షించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, వివిధ మండలాల తహసీల్దార్లు మరియు సర్వే విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ పరిష్కారమే లక్ష్యం

### అర్జీదారుల పట్ల ప్రేమగా మెలగాలి-జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 27: పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులకు సంపూర్ణ పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దిలీప్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలతతో కలిసి అర్జీదారుల నుండి జేసీ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్ కు ఎన్నో సమస్యలతో వస్తుంటారని వారి పట్ల అధికారులు ప్రేమను చూపించడం వల్ల అర్జీదారులకు పరిష్కారం పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సమస్యలను శాఖలవారీగా పరిశీలించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఫీల్డ్ లో పర్యటిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని జేసీ అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పిజిఆర్ఎస్ కు 56 అర్జీలు వచ్చాయిపిజిఆర్ఎస్ -39 రెవిన్యూ క్లినిక్ - 17 ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కరాటే శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### --- గంటా నూకరాజు విజ్ఞప్తి



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం వేసవిలో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నిర్వహించే ఉచిత కరాటే శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నూకరాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ పి. రెమో యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వ్యక్తి వికాసానికి, శరీర దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని అన్నారు. తీరిక లేకుండా గడుపుతున్న నేటి జీవన శైలిలో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వేసవిలో భీమిలి పరిసర ప్రాంతంలో ఉచితంగా కరాటేలో శిక్షణ ఇవ్వాలనే సంకల్పంతో రెమో యాదవ్ ముందుకు వచ్చి ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని వాటిని ప్రతీ ఒక్క తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2వ వార్డు మాజీ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ మాట్లాడుతూ పిల్లలపట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని అన్నారు. వేసవిలో పిల్లలకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన వారి జీవనశైలిలో అనేక పెనుమార్పులు వస్తాయని అన్నారు. రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ పి. రెమో యాదవ్ మాట్లాడుతూ ఈ ఏడాది కూడా ఈనెల 27వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు 40 రోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియం, దొరతోట శ్రీరామ్ యాడ్ ఎదురుగా, ది సిడార్ స్కూల్, ది న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గొట్టిపల్లి, కోరాడపేట, సంగివలస సబ్బివీధి, రామకృష్ణ విద్యాలయం చిట్టివలస నందు ఈ శిక్షణ శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో చేరాలనుకుంటే 9949389265, 7799440422 నంబర్ లలో సంప్రదించాలని కోరారు.

### ఉత్తరాంధ్ర పారిశ్రామిక

# విప్లవానికి నాంది గూగుల్

### --- టిడిపి నాయకులు గంటా నూకరాజు



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, ఐటి మంత్రి నారా లోకేష్ కృషి ఫలితమే ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' అమలు చేయడంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో గూగుల్, మిట్టల్ స్టీల్ ప్లాంట్ లాంటి అతి భారీ పరిశ్రమలతో పాటు వందల సంఖ్యలో ఐటి కంపెనీలు రాష్ట్రానికి వెల్లువెత్తుతు న్నాయని, పరిశ్రమలకు రాష్ట్రంలో అనుకూల వాతావరణాన్ని సృష్టించి యువతకు మేలైన ఉద్యోగ అవకాశాలు రూపకల్పనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయబోతున్న గూగుల్ డేటా సెంటర్ కేవలం ఒక ప్రాజెక్టు కాదని ఇది ఉత్తరాంధ్రలో పారిశ్రామిక విప్లవానికి, యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ- ఉపాధి అవకాశాలకు నాంది అని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు డేటా సెంటర్ కు కావలసిన భూ సమీకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన అనుభవంతో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి, పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ కు నా హృదయపూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.

### ఇంటి పన్ను ముందస్తు

# చెల్లింపుపై 5 శాతం రాయితీ

### జిల్లా పంచాయతీ అధికారి సువర్ణ



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 27: గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సువర్ణ ఒక ప్రకటనలో తెలిపారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రస్తుత ఇంటి పన్ను చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ నెల (మే) 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు పన్ను చెల్లించిన వారు ఈ 5 శాతం రాయితీని పొందవచ్చు. పన్ను చెల్లింపుదారులు 'స్వర్ణ పంచాయత్' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ పన్నును చెల్లించాల్సి ఉంటుందిఈ రాయితీ కేవలం ప్రస్తుత సంవత్సరపు ఇంటి పన్నుకు మాత్రమే వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. పాత బకాయిలు, ఇతర పన్నులు, ఫీజులు లేదా యూజర్ ఛార్జీల చెల్లింపుపై ఎటువంటి రాయితీ ఉండదని వారు గమనించారుజిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఈ రాయితీ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించారు. అర్హులైన పన్ను చెల్లింపుదారులందరూ మే 31వ తేదీలోపు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు.

### అడ్డాపుశిల సచివాలయంలో

# జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 27: పార్వతీపురం మండలం అడ్డాపుశిల గ్రామ సచివాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో భాగంగా ఆయన ఈ సందర్శన చేపట్టారు.సచివాలయ సిబ్బంది సమయపాలనను మరియు బయోమెట్రిక్ హాజరును జేసీ స్వయంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రిజిస్టర్లను, లబ్ధిదారుల జాబితాలను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. ప్రజల నుండి అందుతున్న అర్జీల పరిష్కార ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, గడువులోగా ప్రజలకు సర్టిఫికెట్లు మరియు ఇతర ప్రయోజనాలు అందజేయాలని స్పష్టం చేశారు. నవరత్నాలు మరియు ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే అంశంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ?సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలందించాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి, సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022